SAGAR BOREWELLS Wishes a
Happy Birthday to our Beloved CM Sir
Sri YS. Jaganmohan Reddy
- Pro. M.Rameshbabu, Mangalagiri
Ph: 7981075683, 9652246869

RAJADHANI VARTALU

# రాజధాని వార్తలు

Ph: 0866-2452129, Vijayawada

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి(Amaravati) సంపుటి(Vol):7 సంచిక(Issue):1 పేజీలు(Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం 20-ఆదివారం 26, డిసెంబర్ 2021

## లాంగ్వేజ్‌తో అవకాశాలు బోలేడు!

- **ఈ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌తో అవకాశాలు బోలేడు!**



వెబ్‌సైట్‌లలో యూజర్ ఇంటరాక్టివిటీకి ప్రాధాన్యం పెరుగుతోంది. హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్‌లకు జావాస్క్రిప్ట్‌ను జోడించి గ్రాఫిక్స్, ఇంటరాక్టివిటీతో కూడిన డైనమిక్ వెబ్‌సైట్లకు ఆదరణ ఎక్కువ. దాంతో ఐటీ రంగంలో.. ముఖ్యంగా వెబ్ డెవలప్‌మెంట్‌లో జావాస్క్రిప్ట్ కీలక ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌గా మారుతోంది. చిన్నచిన్న కంపెనీల నుంచి పెద్ద సంస్థల వరకూ.. జావాస్క్రిప్ట్‌ను వినియోగిస్తున్నాయి. దాంతో ఈ టెక్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు డిమాండ్ నెలకొంది. ఈ నేపథ్యంలో.. జావాస్క్రిప్ట్‌తో ప్రయోజనాలు.. ఈ కంప్యూటర్ లాంగ్వేజ్ తీరుతెన్నులు.. నేర్చుకునేందుకు అర్హతలు.. కెరీర్ అవకాశాలపై ప్రత్యేక కథనం...

జావాస్క్రిప్ట్ అనేది వెబ్‌లో హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్‌తోపాటు ఉపయోగించే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్. ఎప్పటికప్పుడు మారుతూ డైనమిక్‌గా ఉండే వెబ్ పేజీలు, యూజర్స్‌తో ఇంటరాక్టివ్‌గా ఉండే వెబ్‌సైట్‌లు రూపొందించేందుకు జావాస్క్రిప్ట్‌ను ఉపయోగిస్తారు. ఇది వెబ్ అప్లికేషన్లు, మొబైల్ అప్లికేషన్లలో ఫ్రంట్ ఎండ్‌లో పనిచేస్తుంది. బ్యాక్ ఎండ్‌సేవల్లోనూ జావాస్క్రిప్ట్ డెవలపర్‌ది ప్రధాన పాత్ర. డెవలపర్ ఉద్యోగాల్లో మూడో వంతు ఉద్యోగాలు వీరికి సంబంధించినవే ఉంటున్నాయి. కాబట్టి జావాస్క్రిప్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకుంటే చక్కటి అవకాశాలు అందుకోవచ్చు.

**జావాస్క్రిప్ట్ అంటే**

జావాస్క్రిప్ట్ అనేది ఇంటరాక్టివ్ వెబ్ అప్లికేషన్‌లను రూపొందించడానికి డెవలపర్‌లు ఉపయోగించే డైనమిక్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్. వెబ్‌సైట్‌లలో ఉపయోగించే డ్రాప్‌డౌన్ మెనూ, ఏదైనా బటన్‌ను క్లిక్ చేయడం, పేజీలో రంగును మార్చడం వంటివి జావాస్క్రిప్ట్‌కు ఉదాహరణలు. జావాస్క్రిప్ట్‌ను వెబ్ అప్లికేషన్లు, గేమ్ డెవలప్‌మెంట్, గ్రాఫిక్స్‌ను రూపొందించడానికి ఉపయోగించే బహుళార్థసాధక ప్రోగ్రామింగ్ భాషగా కూడా పేర్కొంటారు. జావాస్క్రిప్ట్‌ను ఒకసారి రాసి.. ఎన్నిసార్లయినా రన్ చేసే వెసులుబాటు ఉంది.

**అప్లికేషన్స్**

జావాస్క్రిప్ట్, హెచ్‌టీఎంఎల్: ఆబ్జెక్టులను క్రియేట్ చేయడానికి హెచ్‌టీఎంఎల్ ట్యాగ్‌లను ఉపయోగిస్తారు. ఆ ఆబ్జెక్టును ఇంటరాక్టివ్‌గా మార్చడానికి జావాస్క్రిప్ట్ అవసరం ఉంటుంది. ఉదాహరణకు హెచ్‌టీఎంఎల్‌తో వెబ్‌సైట్‌లో 'అప్‌లోడ్ ఫైల్' కనిపించేలా చేయొచ్చు. దాన్ని క్లిక్ చేసినప్పుడు ఆ ఫైల్‌ను అప్‌లోడ్ చేయడానికి వీలుకల్పించేదే జావాస్క్రిప్ట్. అలాగే ఇమేజెస్, టెక్స్ట్‌జ్ ఫీల్డ్ తదితర ఫీచర్లను హెచ్‌టీఎంఎల్‌తో క్రియేట్ చేసినా.. అవి ఇంటరాక్టివ్‌గా పనిచేయాలంటే.. జావాస్క్రిప్ట్‌ను హెచ్‌టీఎంఎల్ ఫైల్స్‌లో పొందుపరచాల్సి ఉంటుంది.

**సీఎస్ఎస్**

జావాస్క్రిప్ట్, సీఎస్ఎస్‌లను వేర్వేరు విధాలుగా వెబ్‌పేజీలలో ఉపయోగిస్తారు. వెబ్‌సైట్‌లో ఆకర్షణీయమైన ఇంటర్‌ఫేస్ కోసం లే అవుట్‌ను రూపొందించడానికి

మిగతా 2లో

# ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వద్దు : సీఎం

- **21 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ**
- **కొనుగోళ్ల వేగం పెంచండి**
- **ప్రత్యామ్నాయ పంటకు ప్రత్యేక బోనస్**



అమరావతి : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆర్బీకేలు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరుతూ, పంటల కొనుగోళ్లు, మద్దతు ధర, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించిన సీఎం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర లభించాలని సూచించారు. తమ ప్రభుత్వం వ్యవసాయానిపెద్ద పీట వేస్తోందని, ప్రతి పంటలకు మద్దతు ధర రావడం ప్రభుత్వ లక్షమని జగన్ స్పష్టం చేశారు. ఆర్బీకేలో కనీసం ఐదుగురు సిబ్బంది ఉండేలా చూడాలని అధికారులను ఆదేశిస్తూ, ప్రతి కేంద్రంలో టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇతర సిబ్బంది కచ్చితంగా ఉండాలన్నారు. రైతుల దగ్గరకు వెళ్లి, వారితో సంప్రదింపులు జరిపి కొనుగోలుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలన్నారు. రవాణా వాహనాలు, గన్నీ బ్యాగులు, హమాలీలను ఈ ఐదుగురు సిబ్బందే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. రైతులకు సేవలందిండంలో అలసత్వం,సమాచార లోపం ఉండకూడదని సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. రంగుమారినా, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులకు తోడుగా నిలవడానికి చరిత్రలో ఎప్పుడూ లేదని విధంగా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు.

రైతుల పండించిన ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల పాత్ర ఉండకూడదని జగన్ ఆదేశించారు. కొనుగోలు తర్వాతే మిల్లర్ల పాత్ర ఉండాలన్నారు. ధాన్యం నాణ్యతా పరిశీలనలో రైతులు మోసాలకు గురికాకూడదని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఇతర దేశాలకు నేరుగా ప్రభుత్వం నుంచే ఎగుమతులు చేసేలా చూడాలని అధికారులకు సీఎం ఆదేశించారు. దీంతో రైతులకు అన్నివిధాల మేలు జరుగుతుందన్నారు.

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే వారికి నగదు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు.

ఆర్బీకే కేంద్రాల్లో ఫిర్యాదుల కోసం ఒక నంబర్ పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. పంటల కొనుగోలుపై రైతుల నుంచే వచ్చే ఫిర్యాదులను , విజ్ఞాపనల సీరియస్ తీసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. జిల్లాల్లో ఉన్న జేసీ నుంచి కూడా పంటల కొనుగోలుపై ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకోలన్నారు. సీసీఆర్సీ కార్డ్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్రంలో రోజుకు సగటున 42,237 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనిని రానున్నా రోజుల్లో మరింత పెంచాలని జగన్ సూచించారు.

రాష్ట్రంలో వరికి ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపేలా రైతులను ప్రోత్సహించాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. ఇలా పంటలు పండించేవారికి ప్రత్యేక బోనస్ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతూ, ప్రత్యామ్నాయ పంటలు కొనుగోలు బాధ్యత కూడా ప్రభుత్వమే చేపడుతున్న విషయాన్ని రైతులకు వివరించాలన్నారు. రైతులకు మంచి ఆదాయాల కల్పన దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్న నమ్మకాలన్ని కల్పించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్ట్





ఏపీలో శ్రీ సిమెంట్
భారీ సంఖ్యలో ఉద్యోగ కల్పన
సీఎం జగన్‌తో ప్రతినిధులు భేటీ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు మరో సంస్థ ముందుకు వచ్చింది. గుంటూరు జిల్లా దాచేపల్లిలో ఈ భారీ ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు శ్రీ సిమెంట్ గ్రూప్ నిర్ణయించింది. ఈ మేరకు సీఎం జగన్ మోహన్ రెడ్డితో ఆ సంస్థ ప్రతినిధులు సమావేశమై ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలపై చర్చించారు.

1500 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ సిమెంట్ ప్లాంట్

సుమారు రూ. 1500 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ సిమెంట్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని శ్రీ సిమెంట్ గ్రూప్ ఎండీ హెచ్ ఎం. బంగూర్, జేఎండీ ప్రశాంత్ బంగూర్‌లు వెల్లడించారు. దీనిపై తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జగన్‌తో సంప్రదింపులు జరిపారు. దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడు వద్ద ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వివరిస్తూ, ఇప్పటికే తొమ్మిది రాష్ట్రాల్లో తమ ప్లాంట్స్ నెలకొల్పినట్లు వారు తెలిపారు..

జగన్‌కు కితాబు

రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా శ్రేయస్సుకోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని శ్రీ సిమెంట్ ఎండీ హెచ్‌ఎం బంగూర్ ప్రశంసించారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. సీఎం చిత్తశుద్ధిని చూసి తాము ఏపీలో ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

ఆంధ్రప్రదేశ్ శ్రీ సిమెంట్ తొలిసారిగా ఇంత భారీ ప్లాంట్ చేస్తుంది. ఇప్పటికే పిడుగురాళ్ల ప్రాంతాలో పలు కంపెనీలు సిమెంట్ ప్లాంట్‌లను నెలకొల్పాయి. తాజా శ్రీ సిమెంట్ గ్రూప్ గ్రీన్ ఫీల్డ్ సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. దీంతో దాచేపల్లి చుట్టు పక్కల ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతున్నాయి. తమ ప్లాంట్ ఏర్పాటుతో అనేక మందికి , ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలతో పాటు, వేలాది మందికి లబ్ది జరుగుతందని శ్రీ సిమెంట్ జేఎండీ ప్రశాంత్ వెల్లడించారు.

# బూస్టర్ డోస్ ప్రయోగాలకు అనుమతివ్వండి

హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే పలు దేశాల్లో ఓమిక్రాన్ ప్రభావం పెరుగుతుండగా, భారత్‌లో కూడా కేసులు పెరుగుతుండటంతో బూస్టర్ డోస్ కోసం డిమాండ్ కూడా ఎక్కువవుతోంది. దీంతో వ్యాక్సిన్ల తయారీ సంస్థలు బూస్టర్ డోస్ ప్రయోగాలు చేసేందుకు కేంద్రాన్ని అనుమతి కోరుతున్నాయి.

హైదరబాదీ వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ బూస్టర్ డోస్ ప్రయోగాలకు అనుమతి ఇవ్వాలని సోమవారం కేంద్రాన్ని కోరింది. తమ వ్యాక్సిన్ కోవాగ్జిన్ లేదా సీరం ఇన్‌స్టిట్యూట్ వ్యాక్సిన్ కోవిషీల్డ్ రెండు డోసులు తీసుకున్న వారికి తమ బూస్టర్ డోస్ ఇచ్చేందుకు వీలుగా ప్రయోగాలు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆ సంస్థ కోరింది. ఈ బూస్టర్ డోస్ టీకాల తరహాలో కాకుండా ముక్కు ద్వారా ఇచ్చేందుకు అవకాశం ఉన్నట్లు తెలిపింది.

నాసికా వ్యాక్సిన్ కోసం మూడో దశ క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడానికి భారత్ బయోటెక్ డీజీసీఐ నుంచి అనుమతి కోరింది. 5 వేల సబ్జెక్టులతో 3 నెలల్లో ట్రయల్స్‌ను ముగించేందుకు కంపెనీ అనుమతి కోరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

మరోవైపు కోవిడ్-19 వ్యాక్సిన్‌లను వైరస్ కొత్త రకాల నుంచి రక్షణ కల్పించడానికి వ్యాక్సిన్ల సర్దుబాటు చేసుకోవచ్చని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్ ) డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా చెప్పారు. కోవిడ్ కొత్త వేరియంట్ ఓమిక్రాన్ పై ఆందోళనల నేపథ్యంలో గులేరియా ఈ వ్యాఖ్యలు చేశారు. కోవిడ్ కొత్త వేరియంట్ అయినా ఇది తేలికపాటి వ్యాధిగా అనిపిస్తుందని, వ్యాక్సిన్‌కు సంబంధించినంతవరకు మనకు రక్షణ ఉండాలని ఆయన సూచించారు.

## రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం

- రాష్ట్రంలో రోజు రోజుకీ పెరుగుతున్న చలి తీవ్రత
- కోస్తాంధ్ర తీరం మీదుగా ఉత్తర గాలుల ప్రభావం
- 10రోజుల పాటు 3-5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల్లో తగ్గుదల

విశాఖపట్నం: కోస్తా తీరం వెంబడి తక్కువ ఎత్తులో ఉత్తర గాలులు వీస్తుండడం.. వీటికి అనుబంధంగా రాయలసీమ మీదుగా వీస్తున్న ఈశాన్య గాలులతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ క్షీణిస్తున్నాయి. రానున్న 10 రోజుల పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో 3%--%5 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నాయని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

ముఖ్యంగా విజయనగరం, విశాఖ, రాయలసీమలోని పశ్చిమ ప్రాంతాల్లో 10 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వివరించారు. చలి గాలులకు తోడు మంచు విపరీతంగా కురుస్తుండటంతో ఉదయం 9 గంటల వరకూ రోడ్లపైకి ప్రజలు వచ్చేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక విశాఖ మన్యంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. చింతపల్లిలో 5.8 డిగ్రీలు, అరకు లోయలో 9.6, మినుములూరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



రాజధాని వార్తలు

## ముందు జాగ్రత్తలే ముఖ్యం

దేశంలో ఒమిక్రాన్ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు ఈ వేరియంట్ 11 రాష్ట్రాలకు పాకింది. ఇంతవరకు మొత్తం 130 కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అత్యధికంగా మహారాష్ట్రలో 54 ఒమిక్రాన్ వేరియంట్ కేసులు నమోదు కాగా 28 కేసులతో ఢిల్లీ రెండో స్థానంలో ఉంది. రాజస్థాన్‌లో 17, కర్ణాటకలో 8, తెలంగాణలో 8, గుజరాత్‌లో 5, కేరళలో 5 కేసులు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, చండీగఢ్‌లలో ఒక్కో కేసు నమోదైంది. ఐరిష్ నుంచి వచ్చిన యువకుడికి ఒమిక్రాన్ వచ్చిందని ఏపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అతనితోపాటు మరో 30 మందిని ఐసోలేషన్‌లో పెట్టినా, వారందరికీ ఎటువంటి రోగలక్షణాలు లేకపోవడం ఊరటనిచ్చే అంశం.

ఈ ఏడాది నవంబర్ 24న దక్షిణ ఆఫ్రికాలోని బోట్సువానాలోని శాస్త్రవేత్తలు వైరస్ స్పైక్ ప్రోటీన్‌లో ఇంతకుముందు చూడని అనేక ఉత్పరివర్తనాలను గుర్తించగా, మూడు వారాల్లోనే, ఈ వైరస్ వేరియంట్ 70 కంటే ఎక్కువ దేశాలకు పాకింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వేరింయట్‌కు ఒమిక్రాన్ అని పేరు పెట్టింది. ఇది ప్రమాదకరమైన, జాగ్రత్త పడాల్సిన అంశంగా ప్రకటించింది. ప్రస్తుతం ఈ వేరియంట్ 91 దేశాల్లో కనిపించింది. దీనికి ముందు వచ్చిన డెల్టా వేరియంట్ కన్నా ఇది వేగంగా వ్యాప్తి చెందుతోందని, అయితే ఇది ప్రాణాంతకమా కాదా అన్నది తెలుసుకోవడానికి ఇంకా కొంత సమయం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

ఏడాదిన్నర క్రితం కరోనా తొలి కేసు నమోదైంది. అప్పటి నుంచి ఇందులో చాలా మ్యుటేషన్లు వచ్చాయి. దాని తర్వాత వచ్చిన డెల్టా ప్రాణాంతకంగా మారింది. కాబట్టి, డెల్టా తర్వాత వచ్చిన ఒమిక్రాన్ గురించి ఆందోళనలు సహజమే. దేశవ్యాప్తంగా టీకాలు పెద్ద సంఖ్యలో వేసినా, ఒమిక్రాన్ వేరియంట్ టీకాలకు లొంగదని డాక్టర్లు ప్రకటించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. న్యూస్ ఛానల్స్ ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ఒమిక్రిన్ వార్తలను ప్రసారం చేయడంలో ముందుంటున్నాయి. ఇదిలా ఉండగా, టీకాలు తీసుకోకపోయినా తీవ్రమైన అనారోగ్యానికి గురికావడం లేదని ఇటీవల డాక్టర్లు ప్రకటించడం ఊరట కలిగించే విషయం.

ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్, నూతన సంవత్సర పండుగలకు ఒమిక్రాన్ వ్యాప్తి చెందకుండా అన్నిదేశాలు ఆంక్షలు విధించాలి. లేదంటే ఈ వ్యాధి శరవేగంగా వ్యాప్తి చెందుతుంది. ఇప్పటికే రెండు సార్లు కరోనా వ్యాప్తితో ఆర్థికరంగం అతలాకుతలంగా కాగ, వైద్యారోగ్యంపై కొత్తగా బడ్జెట్‌ను పెంచవలసి రావడం అన్ని దేశాలకు శక్తికి మించిన భారం అవుతోంది. అందుకే ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దేన్ క్యూర్ అంటే వ్యాధి వచ్చిన తర్వాత నయం చేసుకోవడం కంటే రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం అని ప్రతి ఒక్కరూ గుర్తించి జాగ్రత్తలు తీసుకుంటే మనమంతా సురక్షితంగా ఉండగలం.

## రోజుకు 14 లక్షల కేసులు రావొచ్చు...

న్యూఢిల్లీ : యూరప్‌తో పాటు ఇతర దేశాల్లో కరోనా, ఒమిక్రాన్ కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. ఈనేపథ్యంలో దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. బ్రిటన్‌లో ఇప్పటికే 11 వేలకు పైగా కొత్త వేరియంట్ కేసులు నమోదయ్యాని పేర్కొంది. ఆ దేశాల పరిస్థితి ఇండియాలో వస్తే 14 లక్షల కేసులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంది.

**అనవసర ప్రయాణాలు వద్దు..**
**సింపుల్‌గా నూతనవత్సర వేడుకలు**

దేశంలో కరోనా రికవరీ రేటు 98.38 శాతం పెరిగిందని పెరిగిందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇప్పటి వరకు 136 కోట్ల టీకా డోసులు పంపిణీ పూర్తి చేసిట్లు తెలిపింది.

మరోవైపు దేశంలోని 19 జిల్లాల్లో కరోనా కేసులు సంఖ్య భారీగా పెరిగే ప్రమాదం ఉందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ప్రజలు అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచించింది. ప్రతి ఒక్కరూ మాస్కులు పెట్టుకోవడం, సామాజిక దూరం పాటించడం చేయాలని కోరింది. గుంపులు గుంపులు ఉండరాదని, న్యూ ఇయర్ వేడుకలను కూడా సింపుల్ గా జరుపుకోవాలని కేంద్రం సూచించింది.

**ఒమిక్రాన్ పెనుముప్పు**

ఒమిక్రాన్ ఇప్పటికే 77 దేశాలకు వ్యాపించడంతో ప్రపంప ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది మరిన్ని దేశాలకు వ్యాపిస్తుందని హెచ్చరించింది. ఈ వైరస్ ప్రజల ఆరోగ్యంపై పెను ప్రభావం పడుతుందని పేర్కొంది. ప్రపంచ దేశాలు కలిసికట్టుగా ఈ మహమ్మారి ఎదుర్కోవాలని పిలుపునిచ్చింది.

### జగనన్న పాలనపై వ్యాసాలకు ఆహ్వానం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాహసోపేత నిర్ణయాలతో జరుగుతున్న జన రంజక పాలనపై వ్యాసాలను ఆహ్వానిస్తున్నాం. అమ్మ ఒడి, ఆంగ్ల మాధ్యమం, వాలంటీర్ల వ్యవస్థ, రైతుభరోసా, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, వాహనమిత్ర, వసతి దీవెన, విద్యా దీవెన... ఇలా ప్రభుత్వ పనితీరులో చోటుచేసుకున్న మార్పులను విశ్లేషించాలి.

మీ వ్యాసం సరళమైన తెలుగులో, 500–800 పదాల మధ్య ఉండాలి. వాట్సప్‌లో లేదా పేజ్ మేకర్ 7.0 లేదా యూనికోడ్‌లో టైపు చేసిన ఓపెన్ డాక్యుమెంట్లు మాత్రమే పంపించాలి. బహుమతులకు ఎంపికైన 20 వ్యాసాలే కాక మంచి విశ్లేషణ గల మరో 20 వ్యాసాలను కలిపి పుస్తకంగా ప్రచురిస్తాం. మొదటి (రూ.10 వేలు), రెండు (రూ.5 వేలు), మూడు (రూ.3 వేలు), నాలుగు (రూ.2 వేలు), ఐదు (రూ.1000) బహుమతులతోపాటు ప్రచురించిన ప్రతి వ్యాసానికీ రూ. 1000 ఇస్తాం. బహుమతి ప్రదానం పుస్తకావిష్కరణ రోజే ఉంటుంది. వ్యాసాలు పంపడానికి ఆఖరు తేదీ: 2022 ఏప్రిల్ 30. పంపాల్సిన వాట్సాప్ నంబర్: 9393111740. ఈమెయిల్: srdalitsocialmedia@gmail.com

## దేశంలో మొదటి ఊపిరితిత్తుల మార్పిడి

హైదరాబాద్ : సికింద్రాబాద్ కృష్ణా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్) డాక్టర్లు ఓ అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి విజయవంతం చేశారు. ఈ తరహా శస్త్ర చికిత్స నిర్వహించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని కిమ్స్ డాక్టర్లు చెబుతున్నారు. ఈ శస్త్ర చికిత్సను బ్రీతింగ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారని, క్రియాశీలకంగా ఉంటున్న ఊపిరితిత్తులను మరొకరికి అమర్చడం దీని ప్రత్యేకతని తెలిపారు. వైద్య శాస్త్రంలో దీన్ని **ఎక్స్‌వీవో ఆర్గాన్ పెర్ఫ్యూషన్ సిస్టమ్** అంటారు. ఓ మధ్య వయస్కుడికి ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేశారు కిమ్స్ డాక్టర్లు. కరోనా వైరస్ వ్యాప్తి చెందుతోన్న పరిస్థితుల్లో శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్న వారికి ఈ తరహా శస్త్ర చికిత్స అందుబాటులోకి రావడం, అది విజయవంతం కావడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి.

ఊపిరి తిత్తుల వ్యాధితో బాధపడుతోన్న ఈ పేషెంట్ శ్వాస తీసుకోవడానికి ఈ ఏడాది ఆగస్టు నుంచి రోజూ 10 లీటర్ల ఆక్సిజన్‌ను వినియోగించాల్సి వచ్చేది. ఊపిరితిత్తుల పనితీరు దాదాపు క్షీణదశలో చేరిన సమయంలో డాకర్లు ఈ ఆపరేషన్‌ను నిర్వహించారు. కిమ్స్ ఆసుపత్రిలో డాక్టర్ సందీప్ అట్టావర్, ఆయన సారథ్యంలోని బృందం ఈ శస్త్రచికిత్సను దాన్ని విజయవంతం చేసింది. ఎక్స్‌వీవో ఆర్గన్ పెర్ఫ్యూషన్ సిస్టమ్ ద్వారా ఊపిరితిత్తులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో పని చేయని భాగం అంటూ ఏదీ ఉండదు. వేరొకరు దానం చేసిన ఊపిరితిత్తులు 30 శాతం మేర అధికంగా అవసరార్థులకు అమర్చడానికి వీలు ఉంటుంది.

ఈ ప్రక్రియలో ఊపిరితిత్తులు పాడైపోకుండా ఓ డివైస్ ద్వారా దాన్ని చల్లబరుస్తుంటారు. శ్వాస



తీసుకుంటోన్న సమయంలో అది ఎలాంటి పనితీరును కనపరుస్తుందో.. చల్లబరిచేటప్పుడు అదే రకంగా ఉంటుంది. బ్రాంకోస్కోపీ ద్వారా యాంటీ బయాటిక్స్‌ను ఉపయోగించి ఇన్‌ఫెక్షన్‌కు గురైన ఊపిరితిత్తులను శుద్ధి కూడా చేసే వెసలుబాటు ఈ ప్రక్రియలో అందుబాటులో ఉంటుంది. ఇలా శుద్ధి చేసిన ఊపిరితిత్తులను అవసరార్థులకు అమర్చడం వల్ల మరింత వేగంగా ఆ పేషెంట్ కోలుకోవడానికి అవకాశం ఉందని కిమ్స్ డాక్టర్లు చెబుతున్నారు. ఇప్పటి వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రియాల్లో మాత్రమే పరిమితంగా ఈ బ్రీతింగ్ లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విధానం అందుబాటులో ఉందని కిమ్స్ డాక్టర్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ సందీప్ అట్టావర్ తెలిపారు. దేశంలో తొలిసారిగా దీన్ని నిర్వహించామని అన్నారు. అత్యాధునికమైన ఎక్స్‌వీవో ఆర్గన్ కండీషనింగ్ సిస్టమ్ అనేది ఓ అద్భుత విధానమని ఆయన పేర్కొన్నారు.

ఊపిరితిత్తులను తొలగించిన తరువాత దాన్ని ఐస్‌బాక్స్‌లో ఉంచడం ఆనవాయితీ. ఆ సమయంలో చలికి కొంతభాగం దెబ్బతింటుంటుంది. ఎక్స్‌వీవో ఆర్గన్ కండీషనింగ్ సిస్టమ్‌లో ఆ ఇబ్బంది ఉండదని చీఫ్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజీ డాక్టర్ విజిల్ రాహులన్ తెలిపారు.

## పర్యాటక రంగం అభివృద్ధికై...

- పర్యాటక రంగం అభివృద్ధికై జనవరిలో పెట్టుబడిదారుల సమావేశం
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**రాజధాని వార్తలు:** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి మరియు విస్తరణకై పెట్టుబడిదారుల సమావేశం వచ్చే ఏడాది జనవరిలో విశాఖపట్నం లేదా విజయవాడలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,యువజన శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం అమరావతి సచివాలయంలోని ఆయన చాంబరులో పర్యాటక, క్రీడా శాఖల అధికారులతో మంత్రి సమావేశమై ఆయాశాఖల వారీగా నిర్వహిస్తున్న పనుల ప్రగతిని సమీక్షించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 13 ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏడు, ఐదు నక్షత్రాల హోటళ్లను నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. ఐదు ప్రాంతాల్లో హోటళ్లను నిర్మిస్తామని ఇప్పటికే ఒబెరాయ్, హైయత్ గ్రూపులు ముందుకు వచ్చాయని, మిగిలిన ప్రాంతాల్లో కూడా హోటళ్లను నిర్మించాలనే లక్ష్యంతో ఈ ఇన్వెస్టర్ల మీట్ ను నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు.

వచ్చే మూడు మాసాలు పర్యాటక రంగానికి మంచి సీజన్ అని తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు దేశ,విదేశాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారన్నారు. వీరందరికీ స్వామివారి దర్శనం కల్పించాలనే లక్ష్యంతో ప్రస్తుతం పర్యాటక సంస్థకు ఇస్తున్న వేయి దర్శనం టికెట్లను కనీసం 2 వేలకు పెంచాలని టి.టి.డి. చైర్మన్ శ్రీ వై.వి.సుబ్బారెడ్డిని కోరగా వారు సానుకూలంగా స్పందించారన్నారు. అదే విధంగా కొండ దిగువనున్న పద్మావతి నిలయంలో పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు మరియు కొండపైనున్న శ్రీనివాస నిలయం రెస్టారెంట్నురెన్యువల్ చేసేందుకు చైర్మన్ శ్రీ వై.వి.సుబ్బారెడ్డి ఆమోదం తెలిపారన్నారు.

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పర్చి అంతర్జాతీయ పటంలో రాష్ట్రానికి మంచి స్థానాన్ని కల్పించాలనే ఉద్దేశ్యంతో నూతన టూరిజం పాలసీని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఇందులో బాగంగా 48 ప్రాంతాల్లో నూతనంగా రెస్టారెంట్లను ఏర్పాటుచేసి ఆపరేషన్ అండ్ మెయింటినెన్సుకై ప్రైవేటు సంస్థలకు అప్పగించాలనే లక్ష్యంతో టెండర్లను పిలవడం జరిగిందని, వాటిలో 33 రెస్టారెంట్లకు టెండర్లు అందాయని, మిగతావాటి టెండర్లు అందలేదన్నారు. వీటికి కూడా మళ్లీ జనవరిలో టెండర్లను పిలిచి సాధ్యమైనంత త్వరగా వాటినన్నింటినీ ఆపరేషన్ లోకి తీసుకువస్తామని మంత్రి తెలిపారు. వీటికి తోడు ప్రస్తుతం ఉన్న 38 హోటళ్లు / రెస్టారెంట్లలో ఆక్యుపెన్సీ 50 శాతం మాత్రమే ఉందని, దాన్ని 75 శాతానికి తీసుకువెళ్లేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేటు హోటళ్లకు దీటుగా వీటిని తీర్చిదిద్దుతున్నామన్నారు. వీటిలో క్వాలిటీ కంట్రోల్ మరియు చెక్ చేసేందుకు ముగ్గురు అధికారులతో ఒక టాస్కుఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, ఈ కమిటీ నెలకు కనీసం 10 రెస్టారెంట్లను సందర్శించి వాటి నిర్వహణను మెరుగుపర్చేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా టూరిజం సంస్థకు సంబందించి మొత్తం 38 టూరిజం బోట్లను నడపడం జరుగుతుందని, వీటితో పాటు కొన్ని చోట్ల ప్రైవేటు బోట్లను కూడా నడుపుతున్నామన్నారు. పోచారం, నాగార్జునసాగర్ లో బోట్లను ఆపరేషన్లోకి తీసుకురావడం జరిగిందని, నాగార్జున సాగర్ నుండి శ్రీశైలానికి నడిపే బోటు కొన్ని మరమ్మత్తువల్ల నిలిపివేయడం జరిగిందని, దాన్ని కూడా వచ్చే సంక్రాంతికల్లా ఆపరేషన్ లోకి తీసుకురావడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రైవేటు బోటు ఆపరేటర్లను ప్రోత్సహించే విధంగా తాటిపూడి, తాండవ, సోమశిల, గంటికోట తదితర రిజర్వాయర్లలో కూడా బోటింగ్ సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయితే భద్రత ప్రమాణాల విషయంలో ఏమాత్రం రాజీలేకుండా తగు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

**జనవరి 12 న నేషనల్ యూత్ డే...**

స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జనవరి 12 న నేషనల్ యూత్ డే ను అన్ని రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించాలని కేంద్ర యూత్ సర్వీసెస్ మంత్రి ఆదేశాలు జారీచేశారన్నారు. వారి ఆదేశాల మేరకు జనవరి 12 న విశాఖపట్నం లేదా విజయవాడలలో ఘనంగా నేషనల్ యూత్ డే ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

రాష్ట్రం యొక్క పేరు ప్రఖ్యాతలు పెరిగే విధంగా ఏడాదికి రెండు సార్లు జాతీయ స్థాయి యూత్ ఫెస్టివల్స్ నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దానికి కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర యూత్ సర్వీసెస్ శాఖ అధికారులు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

**మూడు జాతీయ స్థాయి మెగా క్రీడా కార్యక్రమాలు...**

రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు వచ్చే ఏడాది ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మూడు జాతీయ స్థాయి మెగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశించారన్నారు. వారి ఆదేశాలకు అనుగుణంగా మూడు ప్రాంతాల్లో మూడు మెగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించేందుకు క్రీడా శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే సి.ఎం.కప్ టోర్నమెంట్స్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మన రాష్ట్రం నుండి ఒలింపిక్స్ లో పాల్గొన్నబ్యాట్మింటెన్ క్రీడాకారిణి పి.వి.సింధుకు రూ.30 లక్షలతో పాటు విశాఖలో 2 ఎకరాల ప్రభుత్వ స్థలం, హాకీ క్రీడాకారిణి రజినికి రూ.30 లక్షలతో పాటు పాత బకాయిలు రూ.60 లక్షలను కూడా చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ మద్యే జరిగిన వరల్డు బ్యాడ్మింటెన్ చాంపియన్షిప్ పోటీలో రాష్ట్రానికి చెందిన కిదాంబి శ్రీకాంత్ రజతపతకం సాధించినందుకు మంత్రి అభినందిస్తూ త్వరలో వీరికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సన్మానించడం జరుగుతుందన్నారు.

ఈసమావేశంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఎ.వరప్రసాద్ రెడ్డి, రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పర్యాటక సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ,శాఫ్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి,యువజన సర్వీసులు శాఖ డైరెక్టర్ సి.నాగరాణి,సాంస్కృతిక శాఖ సీఈఓ మల్లిఖార్జునతో పాటు ఇంకా పలువురు

Reachout to Over 1 Lakh readers via Rajadhani Vartalu, Ph: 9440662699
rajadhanivartalu@gmail.com, www.rajadhanivartalu.com

## లాంగ్వేజ్‌తో అవకాశాలు బోలేడు!

1వ పేజీ తరువాయి

సీఎస్ఎస్ సహాయపడుతుంది. వెబ్‌పేజీని ఇంటరాక్టివ్‌గా చేసేందుకు జావాస్క్రిప్ట్ ఉపయోగపడుతుంది.

**ఏపీఐ**

అప్లికేషన్ ప్రోగ్రామ్ ఇంటర్‌ఫేస్‌కు సంక్షిప్త రూపం..ఏపీఐ. అప్లికేషన్లను కమ్యూనికేట్ చేయడానికి మధ్యవర్తిగా పనిచేస్తుంది. ఫోన్‌లో ఏదైనా అప్లికేషన్‌ను ఓపెన్ చేసినప్పుడు ఫోన్ నుంచి సర్వర్‌కు డేటా వెళ్లడం, కావాల్సిన సమాచారంతో డేటా మళ్లీ ఫోన్‌కు రావడం ఏపీఐ ద్వారా జరుగుతుంది. జావాస్క్రిప్ట్‌లో ఏపీఐలు సర్వర్, క్లయింట్ మధ్య ఇంటర్‌ఫేస్‌ను ఏర్పరుస్తాయి. వెబ్ అడ్మిన్ సూచనల ఆధారంగా పేజీని యాక్సెస్ చేయడానికి ఏపీఐలు, వినియోగదారులను అనుమతిస్తాయి.

యూజర్‌కు కనిపించే ఫ్రంట్ ఎండ్‌తోపాటు, బ్యాక్ ఎండ్‌లోనూ నోడ్‌జేఎస్‌తో జావాస్క్రిప్ట్‌ను ఉపయోగిస్తారు. వీటిద్వారా డెవలపర్లు డేటాబేస్ నుంచి డేటాను తిరిగి పొందవచ్చు, సేవ్ చేయవచ్చు. అంతేకాకుండా పేమెంట్‌లు చేయడం, సోషల్ మీడియా పోస్ట్‌లను సేవ్ చేయడం వంటివీ చేయొచ్చు. వెబ్‌పేజీల్లో అపరిమితమైన ఫంక్షన్ల ద్వారా జావాస్క్రిప్ట్ భాషను ఉపయోగిస్తారు.

వెబ్ పేజీలలో జావాస్క్రిప్ట్

మౌస్‌తో కదిలించినప్పుడు, క్లిక్ చేసినప్పుడు వచ్చే మార్పులు.

పేజీలో హెచ్‌టీఎంఎల్ కంటెంట్ కలపడం, మార్చడం లేదా తీసివేయడం.

టైపింగ్ చేస్తున్నప్పుడు జరిగే మార్పులు.

ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయడం, అప్‌లోడ్ చేయడం.

కాచీలో డేటా నిల్వచేయడం.

వెబ్‌సైట్ వీక్షకులతో ఇంటరాక్షన్, సందేశాలు పంపడం.

మొబైల్ అప్లికేషన్లు, ఆన్‌లైన్ గేమ్‌లను రూపొందించడానికీ జావాస్క్రిప్ట్ ఉపయోగిస్తున్నారు.

బ్రౌజర్ ఏదైనా

ఇటీవల కాలంలో జావాస్క్రిప్ట్‌ను చాలా విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. దీనవల్ల వినియోగదారుడు వెబ్‌సైట్‌లో ఏదైనా క్లిక్ చేయగానే వేగంగా ప్రాసెస్ అవుతుంది. లోపాలు, బగ్‌ల ఆధారంగా పరీక్షించడం, సవరించడం జావాస్క్రిప్ట్‌తో సులభం. ఏ బ్రౌజర్ అయినా జావాస్క్రిప్ట్ కోడ్‌ను రన్ చేస్తుంది.

ఎలా పని చేస్తుంది

వెబ్ బ్రౌజర్లలో జావాస్క్రిప్ట్, ఇతర కోడ్‌లను అనువదించే ఇంజన్‌లు ఉంటాయి. అవి జావాస్క్రిప్ట్‌లోని కమాండ్స్‌కు అనుగుణంగా డైనమిక్ చర్యలకు దోహదపడతాయి. బాగా రాసిన, ఆప్టిమైజ్ చేసిన కోడ్ ..వెబ్‌పేజీలను సమర్థవంతంగా ఓపెన్ చే స్తుంది. సరిగ్గా లేని ఆదేశాలతో కూడిన జావాస్క్రిప్ట్ యూజర్ బ్రౌజర్‌ను నెమ్మదించేలా చేస్తుంది.

ఎవరు నేర్చుకోవచ్చు

వెబ్‌డెవలప్‌మెంట్‌పై ఆసక్తి ఉన్నవారు ముందుగా హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్ నేర్చుకొని.. ఆ తర్వాత జావాస్క్రిప్ట్‌పై దృష్టిసారించాలి. ఆన్‌లైన్‌లోనూ అనేక ఉచిత మెటీరియల్, ట్యుటోరియల్స్ అందుబాటులో ఉన్నాయి. జావాస్క్రిప్ట్ కమాండ్స్(ఆదేశాలు) ఇంగ్లిష్ మాదిరిగా ఉండటం వల్ల దీన్ని నేర్చుకోవడం సులభం. జావాస్క్రిప్ట్‌లో ప్రాథమిక నైపుణ్యాలపై పట్టు లభించిన తర్వాత.. ప్రోగ్రామింగ్‌లో కెరీర్ ప్రారంభించొచ్చు. జావాస్క్రిప్ట్ స్టడీ గ్రూప్‌లలో చేరడం ద్వారా సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు.

కెరీర్ అవకాశాలు

జావాస్క్రిప్ట్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లో నైపుణ్యం సొంతం చేసుకుంటే.. లక్షల్లో వేతనాలు పొందొచ్చు. అన్ని కంపెనీల్లో జావాస్క్రిప్ట్ వినియోగం పెరగడం వల్ల రానున్న రోజుల్లో జావాస్క్రిప్ట్ డెవలపర్‌లకు మరింత డిమాండ్ పెరగనుంది. నిపుణులైన జావాస్క్రిప్ట్ డెవలపర్‌లను చాలా కంపెనీలు ఫ్రంట్ ఎండ్ వెబ్ డెవలపర్, వెబ్ అప్లికేషన్ డెవలపర్, జావాస్క్రిప్ట్ డెవలపర్, యూఎక్స్ డెవలపర్, వెబ్ డిజైనర్, యూఐ డిజైనర్, ఫుల్ స్టాక్ డెవలపర్, డెవ్‌ఓప్స్ ఇంజనీర్‌లుగా నియమించుకుంటున్నాయి. అంతేకాకుండా ఫ్రీలాన్సింగ్ ద్వారా డెవలపర్లుగా పనిచేయొచ్చు.

## పోరాటాల ద్వారానే హక్కుల సాధన



యండి.ఉస్మాన్ ఖాన్
సీనియర్ జర్నలిస్టు,
సీనియర్ కెమిస్టు

'నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం' అన్నట్లు, చాలా దేశాల్లో మానవ హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితులు నేటికీ కనిపిస్తున్నాయి. రాచరిక, నియంతృత్వ పాలనలు అంతరించి, ప్రజాస్వామ్యాన్ని పూ మాలగా స్వీకరించిన భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం నిరంతరాయంగా కొనసాగుతోంది. యుద్ధాలతో విల విల లాడుతున్న దేశాల్లో, రాచరిక పాలన కొనసాగుతున్న దేశాల్లో మానవ హక్కులకు భద్రత లేదంటే ఒక అర్థముంది. కాని, ప్రజాస్వామిక దేశాల్లో కూడా మానవ హక్కుల హననం కొనసాగడం కంటే దారుణం ఇంకేముంటుంది? అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని గొప్పలు చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా మన పాలకుల్లో చలనం రాకపోవడం విడ్డూరం, విషాదం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాల కాలం కావస్తున్నా, ఇప్పటికీ మనం హక్కుల గురించి మాట్లాడుకోవాల్సిన దుస్థితిలోనే ఉన్నాం. అంటే ఈ ఏడున్నర దశాబ్దుల కాలంలో ఏమీ జరగలేదని కాదు, ఈకాలంలో దేశం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశ ప్రగతి అంబరాన్ని తాకుతోంది. చాలా సంతోషం. కానీ, వాస్తవాభివృద్ధికి ఇదొక్కటే కొలమానం కాదుగదా.!

దేశంలోని పౌరులందరికీ ఎలాంటి వివక్ష, పక్షపాతం లేకుండా సమాన హక్కులు, సమాన అవకాశాలు లభ్యం కావాలి. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధి ఫలాలైనా ప్రాథమికంగా అన్నివర్గాలు, అన్ని సముదాయాల ప్రజలకు సమానంగా, నిష్పక్షపాతంగా, న్యాయంగా అందాలి. అప్పుడే దేశ స్వాతంత్ర్యానికి, అభివృద్ధికి ఒక అర్థమనేది ఉంటుంది. భిన్నకులాలకు, మతాలకు, సముదాయాలకు ఆలవాలమైన మన భారత దేశంలో అన్ని సమాజాల వారికి, ముఖ్యంగా ఈదేశ మూలవాసులైన ముస్లిమ్ మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా అంటే, సమాధానం కోసం నీళ్ళు నమలాల్సిందే. నిజంగానే ముస్లిమ్ మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు లభించి ఉన్నట్లయితే, లభిస్తున్నట్లయితే ఈనాడు వారి పరిస్థితి ఇంత దయనీయంగా ఉండేదికాదు.

దేశజనాభాలో షుమారు పాతిక కోట్లవరకూ ముస్లిం జనాభా ఉంది. వీరిలో 60 శాతం మంది నేటికీ దారిద్ర్య రేఖ దిగువన దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. దీనికి ప్రధానకారణం ముస్లిమ్ సముదాయంలోని విద్యా లేమి అంటే అతిశయోక్తి కాక పోవచ్చు. కాని పాలకుల పాపాన్ని మనం విస్మరించలేం. ఈనాటికీ ముస్లిమ్ జనాభాలో షుమారు 43 శాతం నిరక్షరాస్యత ఉంది. 2001 లో ముస్లిమ్ లలో నిరక్షరాస్యతా శాతం 42. 5 ఉంటే ఇప్పుడు 42.7 శాతం. అంటే ఇంతటి సుదీర్ఘ ప్రస్థానంలో కేవలం 0. 2 శాతం మాత్రమే పెరుగుదల నమోదైందన్నమాట. ఇక దీన్ని బట్టి మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంతగొప్ప కృషి చేశాయో, చేస్తున్నాయో మనం బాగా అర్థం చేసుకోవచ్చు. ఐదునుండి తొమ్మిది సంవత్సరాల మధ్య వయసు కల పిల్లల్లో కేవలం 50 శాతం ముస్లిమ్ పిల్లలు మాత్రమే పాఠశాలకు వెళుతున్నారు. పాఠశాలకు వెళ్ళి మధ్యలో బడి మానేస్తున్న పిల్లల జాబితాలో కూడా ముస్లిముల పిల్లలే అధికంగా ఉంటున్నారు. అయితే ఇక్కడ తమాషా ఏమిటంటే, ముస్లిమ్ మైనారిటీల వెనుకబాటుకు, దుర్భరదారిద్ర్యానికి విద్యా లేమి ఎంతకారణమో, వారు తమ పిల్లలను చదివించుకోలేక పోవడానికి ఆర్థిక వెనుక బాటు కూడా అంతేకారణం. ఈ రెండింటికీ మధ్య అవినాభావ సంబంధమేర్పడి వారి పరిస్థితి రెంటికి చెడ్డరేవడిలా తయారైంది. సర్కారు బడులేమో బాధ్యతాయుతంగా పనిచేయవు. కార్పొరేట్ పాఠశాలల్లో చదివించుకోడానికి వారి ఆర్థిక స్థోమత సహకరించదు. ఇదీ పరిస్థితి.

ఏదో ఒక రకంగా అష్టకష్టాలు పడి ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకడం అంత సులభమేంకాదు. ప్రభుత్వ ఉద్యోగాల్లోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా వారికి ఉద్యోగాలు లభించవు. భయంకరమైన వివక్ష ఏమిటంటే, కొన్ని విభాగాలు అనధికారికంగా ముస్లిములకు ఉద్యోగాలు ఇవ్వరాదన్న విధానాన్ని పాటిస్తున్నట్లు కొన్ని సందర్భాల్లో తెలిసింది. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముస్లిములకు హక్కులు ఎలా లభిస్తాయి, వారి సంక్షేమం ఎలాసాధ్యం ?

ఇక కాస్త ఉన్నత స్థాయి ఉద్యోగాల విషయానికొస్తే, ఐ ఏ ఎస్ ల్లో 3. 0 శాతం, ఐ ఎఫ్ ఎస్ ల్లో 1. 8 శాతం, ఐ పి ఎస్ ల్లో 4. 0 శాతం, రైల్వేస్ లో 4. 5 శాతం, పోలీస్ శాఖలో 6. 0శాతం, ఆరోగ్య శాఖలో 4 శాతం, రవాణా శాఖలో 6.5 శాతం న్యాయ శాఖలో 7. 8 శాతం మాత్రమే ప్రాతినిధ్యం ఉంది. మొత్తంగా చూసినప్పటికీ ఏరంగంలోనూ ముస్లిమ్ మైనారిటీలకు వారి హక్కులు అందడం లేదని, పరిస్థితి ఏమాత్రం సంతృప్తి కరంగా లేదని మనకు అర్థమవుతోంది. జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ నివేదిక లోని 9 వ అధ్యాయం కూడా ఈ విషయాన్ని స్పష్టం చేసింది.

ఇక రాజకీయ ప్రాతినిధ్యం విషయానికొస్తే, లోక్ సభ, రాజ్య సభల్లో మొత్తం సభ్యుల సంఖ్య 790. ఇందులో కేవలం 51 మంది మాత్రమే ముస్లిమ్ సభ్యులు. 245 మంది రాజ్య సభ సభ్యులకు 24 మంది, 545 మంది లోక్ సభ సభ్యులకు కేవలం 27 మంది మాత్రమే ముస్లిమ్ మైనారిటీలున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. శాసనసభల్లో ప్రాతినిధ్యం కూడా దీనికి భిన్నంకాదు. దేశంమొత్తం మీద 4 వేల పైచిలుకు శాసన సభ్యు లుంటే, కనీసం 4 వందల మంది కూడా ముస్లిమ్ శాసన సభ్యులు లేరు. షుమారు పదిహేను రాష్ట్రాల్లో ఒక్క శాసనసభలో కూడా ముస్లిముల ప్రాతినిధ్యం లేదు. అసలు అదీ, ఇదీ అని కాకుండా ఏరంగంలో కూడా ముస్లిమ్ మైనారిటీల ప్రాతినిధ్యం ఏమాత్రం సంతృప్తికరంగా లేదన్నది నిర్వివాదాంశం.

దేశంలోని అతి పెద్ద రెండవ మెజారిటీ సముదాయ ప్రజలు అన్ని రంగాల్లో తమ హక్కుల నిరాకరణకు గురవుతుంటే, ఇక దేశ స్వాతంత్ర్యానికి, దేశ నాగరికతకు, ప్రగతీ వికాసాలకు ఏమైనా అర్థం ఉంటుందా ? భారత్ లాంటి లౌకిక, ప్రజాస్వామ్య దేశానికి ఇది మాయని మచ్చకాదా ? మైనారిటీల హక్కుల ఉల్లంఘన,వారిపట్ల వివక్ష, పక్షపాత విధానాలను ఇలాగే కొనసాగిస్తే అనేక త్యాగాలతో సాధించుకున్న స్వతంత్ర భారత భవిష్యత్తు ఖచ్చితంగా మసక బారిపోతుంది. కనుక ఇప్పటికైనా పాలక వర్గాలు కళ్ళుతెరిచి ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి, స్వతంత్రభారతంలో న్యాయవంతమైన, రాజ్యాంగ బద్ధమైన వారి హక్కును వారికి అందించడానికి ప్రయత్నించాలి. దానికోసం వాళ్ళేదో చేయాల్సిన అవసరం లేదు. జస్టిస్ సచార్ నివేదికను అమలు పరిస్తేచాలు.

అయితే, ఎవరో ఏదో చేస్తారని ముస్లిములు కూడా గోళ్ళుగిల్లుకుంటూ కూర్చుంటే సరిపోదు. ఓటుబ్యాంకు రాజకీయాలను తిప్పికొట్టి తమకు కావలసింది, తమకు దక్కాల్సింది సాధించుకునే దిశగా సామాజిక చైతన్యంతో, నిర్దిష్టమైన ప్రణాళికతో వజ్రసంకల్పం బూనాలి. ప్రజా ప్రాతినిధ్య చట్టాల్లో తమ హక్కువాటా పొందడానికి కార్యాచరణ రూపొందించుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక, మౌలిక హక్కుల సాధనకు, జనాభా ప్రాతిప్రదికన సామాజిక, రాజకీయ, ఆర్థిక, ప్రైవేట్ , పబ్లిక్ జీవన రంగాలన్నిటిలో అందరితో పాటు ముస్లింల ప్రాతినిధ్యానికి, అవకాశాల కల్పనకు, మైనారిటీ అత్యాచార నిరోధ చట్ట సాధనకు, ముస్లిమ్ ల వ్యక్తిగత చట్టాల పరిరక్షణకు, మైనారిటీ కార్పొరేషన్ , మైనారిటీ ఎడ్యుకేషన్ బోర్డ్ , వక్ఫ్ బోర్డు, ఉర్దూఅకాడమీల పరిరక్షణకు ప్రత్యేక చర్యలతో పాటు, ఇప్పటికే అన్యాక్రాంతమైపోయిన వేలాది ఎకరాల భూములు, కోట్లాది రూపాయల విలువ చేసేఇతరేతర ఆస్తుల్ని బాధ్యుల నుండి రాబట్టడం, ఆస్తులు రికవరీ చేయలేని పరిస్థితిలో నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వమే మైనారిటీలకు నష్టపరిహారం చెల్లించడం, వివిధ ప్రభుత్వ కంపెనీలు, సంస్థలు, బోర్డులు, అకాడమీలు, యూనివర్సిటీల్లో మైనారిటీ సంస్థలకు, సభ్యులకు చట్టబద్ధమైన గుర్తింపు, ఉర్దూను రెండవ అధికారభాషగా అమలు చేయడం, విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలతోపాటు, పంచాయితీ మొదలు పార్లమెంటు వరకు ముస్లిములకు వారి జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ల అమలు , తదితర అనేక హక్కులు సాధించుకోడానికి దేశంలోని విశాల హృదయులు, లౌకిక వాదులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, హక్కుల నేతలు, బహుజనులతో కలిసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావాలి. ఈ విధంగా సమిష్టి కృషి, పోరాటాల ద్వారానే తప్ప, తమకు తాముగా ప్రభుత్వాలే బలహీనుల హక్కుల్ని గుర్తిస్తాయనుకోవడం అమాయకత్వమే అవుతుంది.

**(ఈనెల 18 న జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా...)**

# ఒటియస్ పేరుతో పేదలకు ఉరి



◆ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌ" నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకుతాడేపల్లి యం.ఆర్.ఓ గారికి వినతి పత్రం ఇచ్చిన తెలుగుదేశం పార్టీ తాడేపల్లి మండల కమిటీ

☞ ఈసందర్భంగా గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి పఠాన్ ఖాసిమ్ ఖాన్ మాట్లాడుతూ ఒటియస్ అసలు ఎందుకు కట్టాలి 1983 లో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పేదలకు పక్కా ఇల్లు ఉండాలి అనే సదుద్దేశంతో ప్రభుత్వ సహకారంతో పేదలు పక్కా ఇల్లు నిర్మించుకునే దిశగా అడుగులు వేశారు ఆయన చూపిన బాటలోనే అప్పటినుండి వచ్చిన 13 మంది ముఖ్యమంత్రులు ప్రతి ఒక్కరూ వీలైనంత మంది పేదలకు ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్, హడ్కో, నాబార్డ్ నిధులను వినియోగించి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇల్లు కట్టిస్తూ వస్తున్నారు

☞ నేను అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తానని హామీ ఇచ్చి కేవలం సెంటు స్థలం కేటాయించి నేను ఇల్లు కట్టివ్వలేని చేతులెత్తేసిన జగన్మోహన్ రెడ్డికి దశాబ్దాల క్రితం లోన్లు పోంది సోంత ఇల్లు కట్టుకున్న పేద మధ్య తరగతి ప్రజలపై ఒటియస్ పేరుతో రౌడీ మామూలు వసూలు చేసే హక్కు ఏక్కడిది తలకు మించిన అప్పులు చేసి పరిపాలన చేతగాక జనం నెత్తిన ఇలాంటి పిడుగులు కురిపిస్తానంటే ఎవరూ ఒప్పుకోరు వాలంటీర్లను ఇంటింటికీ పంపి ఒటియస్ డబ్బులు కట్టకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ఆపేస్తానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు

☞ ప్రభుత్వ పథకాలకు జగన్ సంపాదించిన అక్రమాస్తుల నుంచి ఇస్తున్నాడా లేక తనేమన్నా హిట్లర్ అనుకుంటున్నాడా తన మాట వినని వారికి ప్రభుత్వ పథకాలు,ప్రభుత్వ సహాయాలు,పెంక్షన్ లు ఆపడానికి రాష్ట్ర ప్రయోజనాలు ప్రజల అవసరాలు గుర్తించి పరిపాలన చేయమని ప్రజలు జగన్మోహన్ రెడ్డి పార్టీకి అధికారం ఇచ్చింది అని ఇక నైనా రాష్ట్ర ప్రభుత్వం ఓటియస్ ను రద్దు చేయాలని అన్నారు

☞ అలాగే తాడేపల్లి మండ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి దొప్పలపూడి జ్యోతిబసు మాట్లాడు తూ

☞ ఒటియస్ పేరుతో ప్రభుత్వ అధికారులు కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బానిలుగా పని చేస్తూ ఒటియస్ టార్గెట్లు సాధించలేని కింది స్థాయి ఉద్యోగులకు మెమోలు ఇస్తూ బయపెడుతున్నారు అని ప్రభుత్వ అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజలకు మంచి జరిగే పనులు ప్రభుత్వం చేత చేయించాలి గానీ ప్రభుత్వం చెప్పిన ప్రతిపనికీ గంగిరెద్దులా తలలాడించకూడదు అని. అంతే కాకుండా ఒటియస్ ఎందుకు కొట్టాలని ప్రశ్నించే ప్రజలు ప్రజా సంఘాలు ప్రతిపక్ష నాయకులపైన అక్రమంగా కేసులు పెడుతున్నారు అని ఈ చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మానుకోవాలి అని

☞ మనం ఉన్నది స్వతంత్ర భారత దేశంలోఅని బ్రిటిష్ పాలనలో కాదు ఈ దేశానికి ఒక రాజ్యాంగం ఉంది దాని ప్రకారం నడుచుకోండి అంతేగానీ రాజారెడ్డి రాజ్యాంగం ప్రకారం నుడుచుకుంటాం అంటే ఐదేళ్ల ఈ ప్రభుత్వం అధికారం కోల్పోయిన వెంటనే వేరే ప్రభుత్వం అధికారంలోకి రాకమానదు అప్పుడు ఈ లెక్కలేని తనాన్ని ప్రశ్నించక మానదు. ప్రజలెవరూ ఈ అరాచక దోపిడీకి రౌడీ వసూళ్లకు భయపడి అప్పులు చేసి ఒటియస్ కట్టోద్దు అని, ఈ జగన్మోహన్ రెడ్డి ఇచ్చే సర్టిఫికెట్ భవిష్యత్తులో నాలుక తీసుకోడానికి కూడా పనికిరాదు. అన్నారు. ఈ నిరసన తరువాత తాడేపల్లి యం.ఆర్.ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పఠాన్ జానీ ఖాన్, కొలనుకొండ గ్రామ అధ్యక్షులు కంచర్ల రంగారావు,తమ్మా శంకర్ రెడ్డి, అక్కినేని సుబ్రహ్మణ్యం, కొల్లి నాగార్జున, తురకా ఏలీయా,యార్లగడ్డ ప్రసాద్, సనకా బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటను పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని

◆ నందిగామ నియోజకవర్గ పరిధిలోని మిర్చి పంటను పరిశీలించిన మాజీ మంత్రి దేవినేని, ఉమామహేశ్వరరావు, మాజీ శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య..










**రాజధాని వార్తలు,** నందిగామ : కృష్ణా జిల్లా (ప్రతినిధి:) నందిగామ నియోజకవర్గ పరిధిలోని, మిర్చినష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. వీరులపాడు మండలం లోని గూడెంమాధవరం గ్రామంలో రైతులు సాగుచేసిన మిర్చి పంటను రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శనివారం మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని మాట్లాడుతూ నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు ప్రకృతి వైపరీత్యాలు కూడా అనుకూలించకపోవడంతో మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చి మార్కెట్లో డిమాండ్ ఉండటంతో చాలా వరకు రైతులు మిర్చి పంటను సాగు చేసి తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు రెండోసారి నారు వేసి ప్రకృతి వైపరీత్యం వల్ల మిర్చి పంట పై నల్లి, తెగుళ్లతో పూర్తిగా నష్టపోయారని అన్నారు. ఇప్పటికే మిర్చి సాగుపై రైతులు ఎకరాకు లక్షా 25వేల రూపాయలు ఖర్చు చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్, మంత్రులు రైతుల సమస్యలను గాలికొదిలేసి పెళ్లిళ్లు, సినిమా టికెట్లు అంటూ కాలక్షేపం చేస్తున్నారని ఇప్పటికైనా వైయస్ జగన్, మంత్రులు మిర్చి రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు అందజేసి మిర్చి రైతులను ఆదుకోవాలని వైసీపీ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తు గా భావించి మిర్చి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి..కౌలు రైతు సంఘం డిమాండ్..**

నందిగామ మండల పరిధిలోని పెద్దవరం,అడవిరావులపాడు,లింగాలపాడు, మాగల్లు, రామ్ రెడ్డి పల్లి గ్రామాలలోమిర్చి తోటలకు వైరస్ తో పాటు నల్ల తామర పురుగులు వలన దెబ్బ తిన్న మిర్చి తోటలను రైతు సంఘం బృందం పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగా కౌలు రైతు సంఘంజిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ మిర్చి పంట దెబ్బ తిన్ని తోటలను తొలిగించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం జరుగుతుంది అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పంట నష్టం పై అంచనాలు కూడా తయారు చేయించుట లేదని అన్నారు.ఆరకోర గా అక్కడ,అక్కడ మిగిలిన మిర్చి తోటలను రక్షించే ప్రయత్నం లో రైతులు భారీ గా పెట్టుబడులు పెట్టుతున్నారు అన్నారు. ఇప్పటికే ఎకరానికి లక్ష నుండి లక్షా యాభై వేల వరకూ పెట్టుబడి అయిందనిఅన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి తోటలకు జరిగిన నష్టం పకృతి విపత్తు గా నిర్ణయించి ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చుండూరు సుబ్బారావు, ఆకుల.వెంకటనారాయణ,పసుపులేటి పుల్లారావు ,బాల కోటి , వెంకటేశ్వరావు,మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీ ఎదుట ఐశ్వర్యారాయ్ హాజరు



ఢిల్లీ: దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులకు సంబంధించి వ్యక్తిగత ఖాతా వివరాలను వెల్లడించిన పనామా పేపర్లు రాజకీయనాయకులు ఇతర సంపన్నులు గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి. దాదాపు 500 మంది భారతీయుల పేర్లు వెలుగులోకి తెచ్చిన ఈ పేపర్లు అమితాబ్ బచ్చన్ కుటుంబానికి సంబంధించిన వివరాలపై కూడా బాంబును కూడా పేల్చింది. దీంతో బిగ్ బీ కుటుంబానికి కష్టాలు వెంటాడుతున్నాయనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే బిగ్ బీ అమితాబ్ బచ్చన్ కోడలు ఐశ్వర్యరాయ్ ఢిల్లీ లోక్‌నాయక్ భవన్‌లో ఈడీ ముందు సోమవారం హాజరైంది. నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ దిల్లీలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కార్యాలయానికి వచ్చారని ఏఎన్‌ఐ వార్తా సంస్థ వెల్లడించింది. పనామా పేపర్స్ కేసులో ఆమెను విచారించడానికి ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. ఇంతకు ముందు రెండుసార్లు ఈడీ కార్యాలయానికి రావాల్సిందిగా ఆమెకు నోటీసులు పంపినా ఆమె విచారణకు రాలేదు. చాలామంది సెలబ్రిటీలు విదేశాలలో అక్రమంగా డబ్బును దాచినట్లు లీకైన పనామా పేపర్లలో ఉంది. పనామా పేపర్స్ కేసులో రాజకీయనాయకులు, నటులు, సెలబ్రిటీలు, క్రీడాకారులు, పారిశ్రామికవేత్తల పేర్లు ఉన్నాయి. వీరంతా పన్ను ఎగవేసినట్లుగా ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే పలు కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు రంగంలోకి దిగి కేసులను ఛేదించే పనిలో ఉన్నారు.

నెలరోజుల క్రితం అభిషేక్ బచ్చన్ హాజరు

పనామా పేపర్ కేసులో అమితాబ్ బచ్చన్ కుటుంబ సభ్యులకు గతంలోనే నోటీసులు ఈడీ నుంచి వచ్చాయి. చాలా కాలం నుంచే పనామా పేపర్స్ కేసును విచారణ సంస్థలు విచారణ చేస్తున్నాయి . దేశంలో పలువురు ప్రముఖులు బడాబాబుల పేర్లు వెలుగులోకి రావడంతో ఈడీ వీరిపై ఫోకస్ చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ ఎపిసోడ్‌లోనే నెలరోజుల క్రితం అభిషేక్ బచ్చన్ ఈడీ కార్యాలయానికి విచారణకు హాజరయ్యారు. కొన్ని డాక్యుమెంట్లను ఈడీ అధికారులకు అందజేశాడు. త్వరలోనే అమితాబ్ బచ్చన్‌ను కూడా ఈడీ అధికారులకు విచారణకు పిలిచే అవకాశాలున్నాయనే వార్తలు వస్తున్నాయి.

2016లో పనామా నుంచి ఓలా కంపెనీకి సంబంధించి రూ.11.5 కోట్లు మేరా టాక్స్ డాక్యుమెంట్లు యూకేలో లీకయ్యాయి. ఇందులో పలువురు రాజకీయనాయకులు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులు సెలబ్రిటీల పేర్లు వెలుగులోకి వచ్చాయి.

ఒక నివేదిక ప్రకారం ఓ నాలుగు కంపెనీలకు డైరెక్టరుగా అమితాబ్ బచ్చన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నాలుగు కంపెనీల్లో మూడు కంపెనీలు బహామాస్, ఒకటి వర్జిన్ ఐలాండ్‌లో ఉన్నట్లు సమాచారం. ఈ కంపెనీలను 1993లో స్థాపించారు. ఈ కంపెనీల క్యాపిటల్ 5వేల నుంచి 50 వేల డాలర్లుగా ఉన్నట్లు నివేదిక ద్వారా తెలుస్తోంది. ఇన్వెస్ట్‌మెంట్ తక్కువగా ఉన్నప్పటికీ బిజినెస్ మాత్రం కొన్ని కోట్లలో ఈ కంపెనీల ద్వారా జరుగుతుందని తెలుస్తోంది. ఐశ్వర్యరాయ్ ఒక కంపెనీకి డైరెక్టరుగా ఉన్నారని ఆ తర్వాత ఆమెను షేర్‌హోల్డర్‌గా మాత్రమే డిక్లేర్ చేసినట్లు సమాచారం.

ఈ కంపెనీ పేరు అమిత్ పార్ట్‌నర్స్ ప్రైవేట్ లిమిటెడ్. దీని ప్రధాన కార్యాలయం వర్జిన్ ఐలాండ్‌లో ఉంది. ఐశ్వర్యతో పాటు ఆమె తండ్రి కె.రాయ్, తల్లి వృందా రాయ్, సోదరుడు ఆదిత్య రాయ్ కూడా ఈ కంపెనీలో భాగస్వామ్యులుగా వ్యవహరించారు. అమిత్ పార్ట్‌నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఈ కంపెనీని 2005లో స్థాపించినట్లు తెలుస్తోంది. అయితే 2008లో ఈ కంపెనీని మూసివేసినట్లుగా ఉంది.

COVID19-State
Control Room
0866 2410978
Helpline: 104


## RAJADHANI CLASSFIED Ad. Call
## 9440662699 rajadhanivartalu.com

### విద్య

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి, 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి, 94930657
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ ఏపీ నీరుకొండ 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు 0863-2370444
- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు 0863-2119726

■ జెమ్స్ స్కూల్
సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ : 130492, డోర్ నెంబర్:145 ఆర్టిపిడికె టౌన్షిప్, ఆపోజిట్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510 , ఆంధ్రప్రదేశ్
అడ్మిషన్స్ కాంటాక్ట్ : 9666256666
ఫ్రంట్ ఆఫీస్ నెంబర్ : 9666436666
ఇమెయిల్:
info.guntur@gemspublicschools.co.in
వెబ్ : gemspublicschool-guntur.co.in
ఫేస్బుక్ : @gpsguntur

### హాస్పిటల్స్

- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డా.యం.ఎ.రెహమాన్, విజయవాడ 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి 7981075683, 9652246869
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, 8008685824
- శాస్త్రి బామ్, ఆయుర్, మంగళగిరి 7999959999
- నుఫేస్ క్లినిక్, డాక్టర్ మెహబూబ్ షేక్ 9849122788
- ఎ.ఏసుబాబు, న్యూసిటీ లింబ్ సెంటర్, గుంటూరు, 9951066705

### సంస్థలు / విక్రేతలు

- వైస్సార్ బహుజన సంక్షేమ సంఘం, 6305479394
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్, 9908188454
- దివ్య వెడ్డింగ్ కార్డ్స్ విజయవాడ 0866-2479651
- ఫీల్మ్ దర్శకత్వం, ఫిరోజ్, 9246400125
- వీడియో షూటింగ్, హరీష్, 9666643567
- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్, నవీన్ 6305479394
- గాలిసా, యస్ రియల్ ఎస్టేట్ అమరావతి, 7288851163
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- ఈకామర్స్ కన్సల్టింగ్, నవీన్, 9008640610
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ ,మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి 8004252422
- చైతన్య జి.జి బ్యాంక్ రాయపూడి, గుంటూరు జిల్లా, 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ ,తాడేపల్లి 0863-2340678
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ ,మాస్క్, 001-2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి, 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్, మంగళగిరి 994860855
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ 7793903754, digitalexponents.in
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220,9989229799
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306

### ధార్మిక సంస్థలు

- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- శాంతిదూత మినిస్ట్రీస్ , మంగళగిరి , 9110521321
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా, అధ్యక్షులు, గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054

### వివాహ వేదికలు

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613

'S' Rice Suppliers
Eat Healthy
Ph: 9849741984

కావలెను
■ కోటక్ బ్యాంకు అనుబంధ సంస్థ లో పనిచేయుటకు అనుభవంగల రిటైర్డ్, విఆర్ఎస్ టీచర్స్ & గృహిణులు కావలెను. అర్హత : ఎస్ఎస్సి టు పీజీ వరకు ఫోన్: 8919728149

- ముస్లిం వివాహ వేదిక వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 94412 83720
- ఏపీ ముస్లిం మాట్రిమోనియల్స్ వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ 70135 92689 (వరకట్నం ఆశించనివారి వివాహ వేదిక)

- **Apartment for Sale**
Sri Vallabha Heights,Devapuram 1st line, Guntur town, Sft: 1750
Northeast facing
* Car parking available * 3rd floor,
3 bed rooms * Apartment construction in 2017, 4 years old,
Call : 9440662699


# పర్యావరణకూ భంగం కలుగుతుందని...


విజయవాడ: విజయవాడ దుర్గాపురం సాంబ మూర్తి రోడ్డు దేవి టవర్స్ మాస్వగృహం నేను నా రిటైర్మెంట్ తరువాత సామాజిక స్పృహతో గత ఏడేళ్లుగా కొన్ని సమస్యలు ప్రభుత్వ దృష్టికి వివిధ పత్రికల ద్వారా తెలియజేసి సమస్యలకు పరిష్కారం చూపే దశగా ప్రయాణం సాగిస్తున్నాను. నేను విజయవాడ దుర్గాపురం వాస్తవ్యుడుని. నేను బాధ్యత గల పౌరుడిగా కాలుష్యానికి బంధం కలుగుతుంది. ఈ విషయం స్థానిక శానిటరీ ఇన్స్పెక్టర్ కి తెలియడం వలన ప్రతిరోజు పరిశుభ్రంగా లేని ప్రదేశాన్ని వారి సిబ్బందితో శుభ్రపరచటం జరుగుతుంది. కొన్ని రోజులుగా గమనించిన పిమ్మట శాశ్వత పరిష్కారాన్ని కోసం మునిసిపల్ కమిషనర్ కార్యాలయంలో డిసెంబర్ 6న స్పందన ద్వారా అర్జీ ఇవ్వటం జరిగింది. తక్షణం ఫెన్సింగ్ కార్పొరేషన్ వారు నా స్పందనలో పొందుపరిచిన విషయానికి వారు నాకు ఇచ్చిన రిసిప్ట్ సంబంధం లేదు. పైప్ లైన్ లీకేజ్ అని నమోదు చేసుకోవటం ఆశ్చర్యం కలిగించింది. మునిసిపల్ కమిషనర్ అనేక దఫాలుగా ఇరిగేషన్ కాలువ గట్టు ప్రాంతాల్లో పర్యావరణకు భంగం కలిగించే అన్ వాంటెడ్ చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులు వేయరాదని పత్రికల ముఖంగా చెప్పడం చెప్పటం



















సామాజిక బాధ్యతతో పర్యావరణ కు భంగం కలిగించే సమస్యను మీకు ఈ పత్రిక ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

విజయవాడ నగరంలో అనేక పంట కాలువలు ముఖ్యంగా రైవీస్ ఇరిగేషన్ ఖాళీ స్థలంలో కొత్త వంతెన నుంచి డీ మార్ట్ వరకు వ్యర్థ పదార్థాలు ప్లాస్టిక్ గ్లాసులు విచ్చలవిడిగా కుప్పలు కుప్పలుగా స్థానిక ప్రజలు విసిరివేయడం వలన పర్యావరణ కు వాతావరణం ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ ఖాళీ ప్రదేశాన్ని మొక్కలు నాటి సుందరీకరణ చేయాలని కట్టు దిట్టమైన గేటు కన్స్ట్రక్షన్ చేయాలని అవసరం ఐతే వాచ్మెన్ నియమించాలని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కోరటం ఐనది. ఉదాహరణకు విజయవాడ ఐమాక్స్ థియేటర్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశం సుందరీకరణ చేయడం జరిగినది. అదే విధముగా ఇక్కడ కూడా చేయాలని ఫోటోలతో సహా చూపించడం అయినది. ఆశ్చర్యముగా జరిగింది. కానీ కట్టుదిట్టమైన పెన్సింగ్ కన్స్ట్రక్షన్ చేయకపోవటం వలన పర్యావరణకూ భంగం కలుగుతుందని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం దీనిపై స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

**- బ్రహ్మ దేశం వసంత కుమార్**
**రిటైర్డ్ రైల్వేఉద్యోగి**

# వైఎస్ఆర్ కు భారతరత్న ఇవ్వాలని...

● వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు)

● దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ కు భారతరత్న ఇవ్వాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు)...

భారత దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇవ్వాలని అసెంబ్లీలో



కుప్పం మున్సిపల్ ఎలక్షన్ క్యాంపెయిన్ లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్ద రెడ్డి తో బాలు...




ముదిరాజుల ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమం లో అతిథిగా వచ్చిన బాలుకు సన్మానం



కుప్పం ఇంచార్జ్ వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ భరత్ తో...



ఎమ్మెల్సీగా ఎన్నికైన భరత ను గజమాలతో సన్మానిస్తున్న బాలు



వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు వల్లెపు వీరరాఘవయ్య తో



ప్రభుత్వ సలహాదారులు ప్రజా సంబంధాలు, వైఎస్ఆర్పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గాయత్రి తో

తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ,రాష్ట్ర శాసనసభ, శాసనమండలి, పార్లమెంటు సభ్యులకు విన్నవించుకుంటున్నానని కుప్పం నియోజకవర్గం, శాంతిపురం మండలం, పొన్నెపల్లి గ్రామానికి చెందిన సి. బాలకృష్ణ(బాలు) తెలిపారు. ప్రస్తుతం వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ర సెక్రటరీ గా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలకృష్ణ(బాలు) దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పనిచేసి తెలుగు ప్రజల జీవితాలపై చెరగని ముద్ర వేశారన్నారు. 2003లో మండువేసవిలో దాదాపు 1467 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మొదలుపెట్టిన ప్రజా రంజక పథకాలలో కొన్ని మీకొరకు...

**ప్రాణాలు నిలిపిన ఆరోగ్యశ్రీ...**

ఒక సగటు కుటుంబం అప్పులు పాలు అవ్వడానికి అనారోగ్యమే ముఖ్యకారణం. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించినటువంటి మహానేత. 108...ఆపద సమయాల్లో అందరికి తెలిసిన ఫోన్ నెంబర్ 108. ఒక్క ఫోన్ కాల్తో కుయ్ కుయ్ అంటూ అంబులెన్స్ తెచ్చే 108 సేవ... ఈయన ఆలోచన నుంచే పురుడుపోసుకుంది. రోడ్ యాక్సిడెంట్ లో కొన్ని లక్షల మంది కి ప్రాణం పోసింది ఈ 108.

104 అయితే పల్లెలకు వెళ్లి షుగరు, బీపీ లకు టెస్ట్లు చేయడం . జ్వరం లాంటి చిన్న చిన్న రోగాలకు వైద్యం అందించి మందులు ఇచ్చేవారు.

**వృద్ధాప్య పెన్షన్లు...**

చంద్రబాబు నాయుడు హయాంలో ఒక్కో గ్రామంలో పది మంది కంటే తక్కువే పెన్షన్ తీసుకునేవారు. కొత్త వాళ్లకు పెన్షన్ ఇవ్వాలంటే అప్పటికే పెన్షన్ వస్తున్న వాళ్లలో ఒకరు చని పోవాల్సిందే. అంత దారుణంగా ఉండేది పరిస్థితి. ఈయన అధికారంలోకి వచ్చిన తర్వాత 75 రూపాయలు ఉండే పెన్షన్ ను 200 రూపాయలకు పెంచి, ఒక వృద్ధాప్య పెన్షన్ కాదు... వితంతువులకు, వికలాంగులకు ,నేత కార్మికులకు... రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ లభించే విధంగా చర్యలు చేపట్టారు.

**అభయ హస్తం**

అభయహస్తం కింద కోటి మందికి నెలకు 500 రూపాయల నుంచి మొదలుపెట్టి పింఛన్ ఇవ్వాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

**ఉచిత విద్యుత్**

ఉచిత విద్యుత్ హామీ ఆచరణ సాధ్యం కాదంటూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు గట్టిగా వ్యతిరేకించినా, ఈయన అమలు చేసి చూపించిన తీరు చూసి చంద్రబాబు తన అభిప్రాయాన్ని మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**పావలా వడ్డీ... ఇందిర క్రాంతి పథకం**

మహిళలంటే ప్రత్యేకమైన గౌరవాభిమానాలు ప్రదర్శించటం ఈ నైజం! మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే వారి సమస్యలు చాలావరకు పరిష్కరించబడతాయి అనేది ఈయన విశ్వాసం ! గత ప్రభుత్వం మహిళా సంఘాలకు వందల కోట్ల రూపాయల మేరకు, అది రూపాయి వడ్డీ కి, అది కూడా అతి తక్కువ సంఘాలు ఇస్తేతే.... ఈయన హయాంలో వేల కోట్ల రూపాయలు కేవలం పావలా వడ్డీకి ఇవ్వడంతో... ఎక్కువ సంఘాలు ఏర్పడ్డాయి.

**వ్యవసాయం**

రైతు దేశానికి వెన్నుముక అని రైతు క్షేమంగా ఉ ంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని మొదటినుంచి నమ్మిన వ్యక్తి ఈయన! అలాంటిది... అసలు" వ్యవసాయమే దండగన్న" అన్న ధోరణితో గత ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేయడంతో వాళ్ళు వలసపోవడం, అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడి జీవితాలు అతలాకుతలమవడం కళ్ళారా చూసిన ఈయన




దివంగత మాజీ ముఖ్యమంత్రి జనహృదయనేత వైయస్సార్ కు బాలు ఘన నివాళి

తాను అధికారంలోకి వచ్చాక వాళ్లని అన్నివిధాలా ఆదుకొని రైతులను రాజుగా వ్యవసాయాన్ని పండగ చేయాలని సంకల్పించి ఉచిత విద్యుత్తు ఆరోజు వరకు ఉన్న కరెంటు బకాయిల మాఫీ, చనిపోయిన రైతు కుటుంబాలకు పరిహారం, రైతులకు రుణ మాఫీ కూడా కేంద్ర సాయం తో చేయించు గలిగారు. ఫీజు రీయింబర్స్మెంట్ అయినా, రైతులకు ఇన్సూరెన్స్ అయినా ,పంటలకు బీమా సౌకర్యమైన, ఇన్పుట్ సబ్సిడీ అయినా, మద్దతు ధర అయినా, ఎరువులు.. విత్తనాల సబ్సిడీ అయినా, రైతుల కోసం చేసినవే!

**ఫీజు రియంబర్స్మెంట్**

ఏ పేద వాడైనా రెండే రెండు కారణాలతో అప్పులు పాలవుతాడు ఒకటి పిల్లల్ని చదివించడానికి రెండు ఆరోగ్యం బాగోలేక హాస్పిటల్కు పోవాల్సి వస్తే! పేదరికం వల్ల ఉన్నత చదువులు చదువుకోకుండా ఉండే పరిస్థితి కానీ అప్పులు పాలయ్యే పరిస్థితి కానీ రాకూడదని ఆలోచనతో... డాక్టర్లు, ఇంజనీర్లు , లాయర్లు, ఐఏఎస్ లాంటి పెద్ద పెద్ద చదువులు ప్రతి పేదవాడు చదువుకోవాలని వాటివల్ల వాళ్ళ కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన చెందలన్న సంకల్పంతో దేశంలోనే తొలిసారిగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రారంభించారు. విద్యా రంగం పట్ల తన ప్రభుత్వ ప్రాధాన్యతను చాటిచెప్పారు. తద్వారా ఉన్నత చదువులు అభ్యసించే మహత్తర అవకాశాన్ని వారికి కి కల్పించారు.

**మైనార్టీలకు..**

ముస్లిములు వెనుకబడి ఉండటానికి ఆర్థిక వెనుకబాటు, వసతుల లేమి, విద్యార్థులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ లేకపోవడం ప్రధాన కారణమని గుర్తించారు. 50 లక్షల మంది ముస్లిం మైనారిటీలకు లక్ష రూపాయలు లోపు ఉ న్న అప్పును రుణమాఫీ చేసి, దేశంలోనే మైనారిటీలకు విద్య ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈయనే!

**బడుగు బలహీన వర్గాలకు...**

బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా ప్రత్యేకమైన పథకాన్ని ప్రవేశపెట్టారు దీనిలో భాగంగా లక్ష రూపాయల లోపు లోనున్న ఎస్టీలకు, బీసీలకు, చేనేత కార్మికులకు కొన్ని వందల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశారు.

**భూ పంపిణీ.ఇందిర ప్రభ**

భూమి లేని నిరుపేదలకు ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీలకు భూములు పంచే కార్యక్రమానికి అధికారంలోకి రాగానే ఈయన శ్రీకారం చుట్టారు. దాదాపు 6 లక్షల ఎకరాలు పైన 4.3 లక్షల మంది పేదలకు పంపిణీ చేసి పట్టాలు ఇచ్చారు

**ఇంద్రమ్మ గ్రామాలు**

పల్లెసీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు. పల్లెసీమల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని చెప్పిన బాపూజీ మాటలు స్ఫూర్తిగా స్వీకరించి, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమైంది. గృహ నిర్మాణం ,త్రాగునీరు ,రోడ్డు నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ,వైద్య సేవలు, పెన్షనులు,స్కూల్స్ లాంటి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలన్నిటిని నుండి ఒక చోటకు చేర్చి ఇందిరమ్మ పథకం ద్వారా అమలు చేసింది ఈయన ప్రభుత్వం.

**ఇందిరమ్మ ఇల్లు... రాజీవ్ గృహకల్ప**

పక్కా ఇల్లు ప్రాథమిక హక్కుగా భావించి గుడిసెలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే దిశగా ప్రజలందరికీ పక్కా ఇల్లు సమకూర్చాలని లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇల్లు పట్టణాల్లోరాజీవ్ గృహకల్ప పథకాలను ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా మనరాష్ట్రంలో 46 లక్షలు ఇల్లు కట్టారు.

**జలయజ్ఞం..**

జలయజ్ఞం ద్వారా బీడు భూములను సాగులోకి తెచ్చి శాశ్వతమైన గ్రామీణ అభివృద్ధి చేయాలని ఎంతో ఆరాటపడ్డారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలయజ్ఞం పేరిట... 86 ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈయన హయాంలో 12 ప్రాజెక్టులు పూర్తి చేశారు. మరో 21 ప్రాజెక్టులను పాక్షికంగా పూర్తి చేసి 20 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించారు.

**డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి, ఆయన ఆశయాల సాధనకు, బహుజనుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. కుల, మత, వర్గ, వర్ణ రాజకీయాలకతీతంగా మానవత్వమే తన అభిమతంగా భావించి ప్రజా సంక్షేమ సుపరిపాలన అందించినటువంటి దివంగత ప్రియతమ ఏపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి భారత దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ మద్దతు తెలపాలని వైయస్సార్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ బాలకృష్ణ(బాలు) కోరారు.**

– సి.బాలకృష్ణ (బాలు)





యస్ సి రెల్లి చైర్మన్ వడ్డది మధుసూదనరావు కు, లిడ్ కాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ కు సన్మానించిన బొక్కా నాని

**రాజధాని వార్తలు, మంగళగిరి:** మల్లవరపు చిన్ని ఇంటి వద్ద కృతజ్ఞత ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ యస్ సి కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, వడ్డది మధుసూదనరావు, లిడ్ కాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ , మంగళగిరి సోషల్ మీడియా కన్వీనర్ మేకా వెంకటరామిరెడ్డి, ఏపీ స్టేట్ క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్స్.., స్థానిక వైసిపి నాయకులు బొక్క నాని, పులి భుజంగరావు , కట్టెపోగు ఉదయ్ భాస్కర్, కొరిటిపాటిప్రేమ్, రాష్ట్ర వైసిపి నాయకులు యస్ సి మాదిగ చైర్మన్ కనకా రావు

# ముస్లిం స్మశాన వాటికలో కంపచెట్ల తొలగింపు

● శ్రమదానంతో ముస్లిం స్మశాన వాటికలో కంపచెట్ల తొలగింపు.



**రాజధాని వార్తలు, మంగళగిరి:** ఎర్రబాలెం

మన యర్రబాలెం గ్రామ ముస్లిం స్మశాన వాటిక (ఖబర్ స్థాన్) లో పెరిగిన కంపచెట్లను ఇటీవల ముస్లిం యువత ఆదివారం శ్రమదానం చేసి తొలగించారు. గత కొంతకాలంగా స్మశాన వాటికలో చెట్లు పెరిగి మృతుల జనాజా తీసుకు వెళ్లి ఖననం చేసేందుకు సైతం ఇబ్బందులు పడుతోన్నారు. ఈ విషయాన్ని గమనించిన ముస్లిం యువత శ్రమదానం చేసి కంపచెట్లను తొలగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అయితే స్మశాన ఆవరణలో కంపచెట్లు దట్టంగా పెరిగి ఉండటంతో కొద్ది భాగంలో మాత్రమే వాటిని తొలగించారు. మిగిలిన కంపచెట్లను కూడా త్వరలోనే తొలగిస్తామని తెలిపారు. కాగా త్వరలోనే ముస్లిం స్మశాన వాటిక అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగా గ్రావెల్ తో మెరక తోలించడంతో పాటు సీసీ రహదారుల నిర్మాణం, రక్షిత మంచినీటి వసతి ఏర్పాటుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) హామీ ఇచ్చిన సంగతి అందరికీ విదితమే.ఈ లోగా అంత్యక్రియలకు ఇబ్బందులు లేకుండా ముస్లిం యువత శ్రమదానం ద్వారా కంపచెట్లు తొలగించుకోవాలని ఎమ్మెల్యే ఆర్కే సూచించారు. దీంతో ముస్లిం యువత శ్రమదానం ద్వారా కంపచెట్ల తొలగింపు చేపట్టారు.

## డిసెంబర్ 21న 'సచివాలయ' దినోత్సవం

● సీఎం జగన్ వల్లే ఒకేసారి లక్షలాది మందికి ప్రభుత్వ ఉద్యోగాలు

● కృతజ్ఞతగా ఆయన పుట్టినరోజున ఉత్సవాలు.. ఉద్యోగులంతా పాల్గొనాలి

● గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి పిలుపు

అమరావతి: రాష్ట్రంలో ఓ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి ఒకేసారి 1.34 లక్షల మందికి ప్రభుత్వ ఉ ద్యోగాలిచ్చిన సీఎం వైఎస్ జగన్కు కృతజ్ఞతగా.. ఆయన పుట్టినరోజైన డిసెంబర్ 21న గ్రామ, వార్డు సచివాలయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి తెలిపారు. గతేడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నామని, ఈసారి మరింత ఉత్సాహంతో వేడుకలు నిర్వహించాలని ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు.

సచివాలయాల సిబ్బంది అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సచివాలయ ఉద్యోగులెవ్వరూ ప్రొబేషన్ డిక్లరేషన్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలిచ్చిందని చెప్పారు. కొత్త పీఆర్సీ కూడా వర్తిస్తుందని అధికారులు తెలియజేశారని పేర్కొన్నారు.

# నందిగామ మండల సర్వసభ్య సమావేశం

● నందిగామ మండల సర్వసభ్య సమావేశం

● మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ పనులపై అధికారులతో సమీక్ష

● స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలి...

● ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు...



**రాజధాని వార్తలు,** నందిగామ: కృష్ణా జిల్లా ప్రతినిధి:నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిగెల సుందరమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్" మొండితోక.జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.అనంతరం పలుశాఖల అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్" మొండితోక.జగన్ మోహన్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామాలలో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ,అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ,ఆరోగ్య కేంద్రాలు - అంగన్వాడి కేంద్రాల పనితీరునుపర్యవేక్షిస్తుండాలని, అధికారులు కూడా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉండాలని సూచించారు .అదేవిధంగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధికి దృష్టిసారించాలని ముఖ్యంగా గ్రామంలో ప్రతి సమస్యపై అవగాహన కలిగినప్పుడే ప్రజల అభిమానం పోందడటానికి వీలు ఉ ంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునురు కొండారెడ్డి ,జడ్ పి టి సి సభ్యులు గాదెల బాబు, వైస్ ఎంపీపీ,ఎంపిటిసిలు, సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓంకారేశ్వర స్వామి వార్ల పునఃప్రతిష్ఠ





**రాజధాని వార్తలు,** నందిగామ: నందిగామ మండలం అంబారుపేట గ్రామం మునేటి ఒడ్డున పార్వతీ సమేత ఓంకారేశ్వర స్వామి వార్ల పునఃప్రతిష్ఠ విగ్రహ మహోత్సవ కార్యక్రమం 4వ రోజు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి రాష్ట్ర మాజీ హోం శాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావు, గరికపాటి నాయన్య , ఇంవెంటా కంపెనీ అధినేత చెరుకూరి సత్యనారాయణ దంపతులు , గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం ప్రదర్శించబడిన ఈ దేవాలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామ పెద్దల రాజకీయ నాయకుల దేవాదాయ శాఖ అధికారులతో పూన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు. 5రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని వేద పండితులుచే ఈ కార్యక్రమాలు ఐదు రోజులపాటు విశేషంగా జరుగుతాయి అని దేవాదాయశాఖ తెలిపారు.ఈరోజు వేద స్వస్తి, ధాన్యాధివాసం కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జెమ్స్ స్కూల్ : సిబియస్ఇ బోర్డు అఫిలియేటెడ్ న్యూఢిల్లీ (130492) కాజా గ్రామం, మంగళగిరి మండల్, గుంటూరు-522510, ఆంధ్రప్రదేశ్ అడ్మిషన్స్ కాంటాక్ట్: 9666256666 ఫ్రంట్ఆఫీస్ నెంబర్ : 9666436666

# కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం..

● ఆలస్యంగా ప్రారంభమైన కంచికచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం.. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వివరాలు..




**రాజధాని వార్తలు,** నందిగామ: నందిగామ, కృష్ణా జిల్లా ప్రతినిధి :స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమయానికంటే గంట 20 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది. స్థానిక శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావుతో మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎంపీపీ బషీర్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ప్రారంభించారు. సమావేశం ప్రొటోకాల్ రగడతో ప్రారంభమైంది. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బండి మల్లికార్జున రావు ప్రోటోకాల్ ప్రకారం వేదికపైకి తనను ఆహ్వానించక పోవడంతో సభ్యులందరి ముందే తన అసహనాన్ని వ్యక్తం చేశారు.

మండల పరిషత్ ఉపాధ్యక్షుడినైనా తనకు సీటు కేటాయించలేదు, కానీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మార్తె రజిని కు వేదికపై సీటు కేటాయించడం వెనుక ఉద్దేశం ఏంటని ఎంపీడీవో కే శిల్పను సూటిగా ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే కలగజేసుకొని మొట్టమొదటి సమావేశం కావడంతో ప్రతి ఒక్కరు సంయమనం పాటించాలని కోరారు. కొన్ని పొరపాట్లు జరిగిన మాట వాస్తవమేనని స్వయంగా బండి మల్లికార్జున సభా వేదిక పైకి ఆహ్వానించారు. వ్యవసాయం, హార్టికల్చర్ శాఖతో ప్రారంభమైన సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి రెంటపల్లి సురేష్ మాట్లాడుతూ మండలంలో 17 రైతు భరోసా కేంద్రాల కార్యాలయాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉ ంటున్నారని రైతులకు అవసరమైన సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందజేస్తున్నారని తెలిపారు.

ప్రతి ఒక రైతు, రైతు భరోసా కేంద్రాలలో తమ సమాచారాన్ని నమోదు చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే అన్ని రకాల పథకాలు ఉ పయోగించుకోవాలని ప్రధానంగా ప్రతి ఒక రైతు ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన కోరారు. ఉ ద్యాన శాఖ చెందిన అధికారి అహ్మద్ సుహైల్ మాట్లాడుతూ ప్రస్తుతం మిర్చి లో ఆశిస్తున్న తామర నల్లి ప్రభావం కారణంగా పంట నష్టం భారీ సంఖ్యలో ఉందని ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య కావడంతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం పై నష్టపరిహారం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఎకరాకు 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదించినట్లు ఆయన తెలిపారు.

సమావేశం ముగింపుగా ఎంపీడీవో కే శిల్పా మాట్లాడుతూ 22-23 సంవత్సరానికి గాను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు లక్షల ముప్పై వేల నూట అరవై ఏడు పని దినాలకు గాను 7.55 కోట్ల నగదు ప్రతిపాదించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 108 వాహనం షెడ్డును మరమ్మతులు చేయాలని మండల పరిషత్ కార్యాలయ మరమ్మతులు మరియు మరుగుదొడ్ల నిర్మాణం చేయించాలని తీర్మానించారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com